

"ఏమండోయ్ ! మిమ్మల్నే, ఎన్నిసార్లని లేపాలి. లేపేది మిమ్మల్నికాదూ ?" వినుకుంటూ శ్రీమతి వేస్తున్న కేకలకు చంచలావుకు మెలుకువ వచ్చింది.

ఆదివారం—

మనసుతీరా ఈ రోజయినా నిదురపోవాలనుకున్న చంచలావుకు ఆరు దాటీదాటకమునుపే లేపవలసిరావటం గొప్పచిరాకును కలిగించింది.

"అబ్బ—బ్బ, కాస్త ప్రశాంతంగానైన నిదురపోనీయవు కదా ! ఏదో మునిగిపోతున్నటు ఏమిటా కేకలు" బెడ్‌మీద ఒక ప్రక్కనుండి మరొక ప్రక్కకు దొర్లుతూ అన్నాడు చంచలావు.

"మీకేం మగమహారాజులు ఎంతయినా సాగించుకుంటారు. అవతల చంటాడి ఏడుపు వినిపించటంలా ?"

"అయితే ఏమంటావు ?" ముఖం మీద దుప్పటిని తొలగించిచూస్తూ అన్నాడు.

"బాగుందండి చోద్యం. వాడు మంచం మీదనుంచి జారి క్రిందపడ్డాడు."

"ఆ :..." కంగారుగాలేచాడు చంచలావు.

"నోరులేని పసివెధవ యిందాకటినుంచి చెయ్యి ముట్టుకోనివ్వటంలేదు. ఒకటే ఏడుపు త్వరగా డాక్టరుకు చూపించి రండి."

ఉన్న కాస్తమత్తు ఎగిరిపోవటంతో పనులన్నీ అయినాయనిపించి చంటాడిని భుజాన వేసుకోని రోడ్డునపడాడు చంచలావు.

నడుస్తున్నాడన్నమాటేగాని మనసు పరిపరి విధాల పోసాగింది.

తను 'పెళ్ళి' గాకముందు ఎంత రాజాలా బ్రతికాడు—ఏదీ తన ఇష్టానికి వ్యతిరేకంగా జరగనిచ్చేవాడు కాదు. ఇష్టమున్నంతవరకు బద్ధకంగా పడుకోవటం, మనసుతీరా డ్రస్ చేసుకోవటం, నచ్చిన ప్రతివస్తువును స్వంతం చేసుకోవటం, వూటకోవిందు ప్రతిరోజు పసందుగా గడిపేయటం.........ఓహో! ఆ రోజులు ఇకరావు.

'మరి ఈనాడో తన ఇష్టాలతో ప్రమేయం లేకుండ సాగించుకొస్తున్నాడు. ఎన్నో సందర్భాలలో తన వ్యక్తిత్వాన్ని కోల్పోతున్నాడు. తనవాళ్ళకోసం ఎన్నో విషయాలలో రాజీపడవలసివస్తూంది. జీవితమంటే ఇదేనా ? ఏమో అయితే వసంత తనను సాధిస్తున్నదా చ్చా లేదు. తనంటే వసంతకు ప్రాణం. ఒక్కక్షణం విడిచివుండటానికి ఇష్టపడదు. అసలదే ఈనాడు తనకు ప్రాణం కంటకంగా తయారయింది. హాస్పటల్ దగ్గరవటంతో ఆలోచనల నుండి వర్తమానంలోకివచ్చాడు చంచలావు.

**ట్రిప్.గా టాయ్‌లెట్ అయి విశ్రాంతితో బయటకు బయలుదేరిన చంచలావు ఎదురుగా వసంత కనిపించగానే తనప్రక్కనే బాంబుపేలినట్లుగా అదిరిపడ్డాడు ముఖం పాలిపోగా తప్పుచేసి దొరికిపోయిన పిల్లవాడిలా నోటమాటరాక నిశ్చేష్టుడై నిలబడిపోయాడు మౌనంగా అనుసరించాడు**

చంటాడిని డాక్టరుకు చూపించి తిరుగు ముఖంపట్టిన చంచలావును ఆలోచనలు తిరిగి చుట్టుముట్టాయి.

"అసలే మీ ఆరోగ్యానికి హోటల్‌భోజనం సరిపడదు. ఇక్కడవున్నా అమ్మగారింట్లో వున్నా ఊళ్ళోనేకాబట్టి వెళ్ళవలసింది ఆ హాస్పిటల్‌కే ఇప్పుడు ఇక్కడ నాకేమి తక్కువైందని..." చంటిగాడి పుటకలకు కూడ వసంత తనను విడిచివుండలేదు.

తాత్కాలికంగానైన తనలోని ఇష్టాన్ని పూర్తిగా అనుభవించాలి. అప్పుడుగాని తన మనసుకు శాంతిలేదు అది సానుకూల పడాలంటే వున్నది ఒక్కటే మార్గం. అలా చెయ్యటమే ఉత్తమం నిర్ణయించుకున్నాడు చంచలావు.

* * *

ఆఫీసునుంచివస్తూ "వసంతా......... వసంతా ! ఏంచేస్తున్నావోయ్" పిలిచాడు చంచలావు.

"ఏమిటో ఈ రోజు త్వరగా వచ్చినట్లున్నారు" అంది చేతిలోని కాఫీని అందిస్తూ వసంత.

"ఏంలేదోయ్ ! ఆఫీసుపనిమీద బయటకు వచ్చి టయిమయిపోవడంతో తిన్నగా ఇంటికే వచ్చాను. అన్నట్లు గురువారం బొంబాయి కేంప్ వెళ్ళవలసివుంది. నా సామాన్లు రెడీచేసి వుంచు" అన్నాడు చంచలావు కాఫీని సిప్ చేస్తూ.

"అదేమిటండి : మీరు కేంప్‌కెళ్ళవలసిన అవసరం వుండదుకదా !"

"ఆఫీసులో సీటు మారింది. దానితోపాటు కేంప్ కెళ్ళటంకూడా అవసరమవుతూంది."

"మిమ్మలనువిడిచి నేను, చంటిగాడు వుండగలమా ? కేంపుకు వెళ్ళవలసి రాకుండ మానేజ్ చేయవలసి వుండవలసింది."

"లేదు వసంత. తప్పనిసరి పరిస్థితులలో ఒప్పుకోక తప్పిందికాదు. వారంరోజులంటే ఎంతలోకి తిరిగివస్తాయి. అయినా ఇప్పటికీ అలవాటు చేసుకోకపోతే ఎలా".

"మీకే, మీరలాగే అంటారు. మిమ్మలను విడిచివుండాలంటే మాకెంత ఇబ్బందిగా వుంటుందో అలోచించరు."

"సరేనోయ్, నాకుమాత్రం తెలియదా ! పరిస్థితుల కనుగుణంగా నడుచుకోక తప్పదు" అనునయించాడు చంచలావు. కాళ్ళకు పెనవేసుకున్న చంటిగాణ్ణి ఎత్తుకొని ముద్దు పెట్టుకుంటూ.



వాకిటిదరి వంక మార్చి మార్చి చూస్తూ దీర్ఘంగా నిట్టూర్పు విడుస్తూ వంటింటిలోకి దారి తీసింది వసంత.

* * *

"అక్కా, బోట్స్ క్లబ్ వైపు వెళుతున్నాయన బావగారిలా కనిపించటంలా!" అడిగాడు ఎటో చూస్తున్న వసంతను పబ్లిక్ గార్డెన్‌లోని పచ్చికమీద కూర్చోబోతున్న చలపతి.

చలపతి చంద్రరావు బావమరిది.

"బావగారిలా ఏమిట్రా. బావగారే!" అంది తన ఆశ్చర్యాన్ని కళ్ళతో వ్యక్తపరుస్తూ వసంత.

"అదేమిటి! బావగారు బొంబాయి క్యాంప్ మీద వెళ్ళారని చెప్పావుగా?!" అన్నాడు చలపతి.

"అవున్రా. బొంబాయి వెళుతున్నాననే చెప్పారు."

"మరి ఇక్కడెలాగున్నారు?!"

"అదే అంతుపట్టకుంది" అంది వసంత తన కంగారునంతా గొంతులోనే దిగమింగుతూ.

"ఎవరో ప్రక్కనున్నట్లున్నారు" దూరంగా కనుమరుగవుతున్న వారివంక చూస్తూ అన్నాడు చలపతి.

"అవును. అలా చూస్తూ వూరుకుంటావేరా; బావగారిని పిలవనైన పిలవకుండ" మహా ఆందోళన పడసాగింది.

"ఎందుకలా జరిగిందా అని ఆలోచిస్తున్నాను."

"ఆలోచించటానికేముంది. ఇదేదో గూడుపుఠాణీలా వుంది. తొందర పడిపోతే

మన చేయి దాటిపోవచ్చు" అంది ఏదో నిశ్చయాని కొచ్చినట్లుగా.

"తొందరపడి అనర్థాలకు దారితీసేకంటే అసలు విషయమేమిటో తెలుసుకోవటం మంచిది. నువ్విక్కడేవుండు ఇప్పుడేవస్తాను"

"నేనూ వస్తాను నీతో"

"వద్దు. నీవు నాతోవుంటే అసలు విషయమేమిటో తెలుసుకోలేకపోవచ్చు" చంద్రలావును అనుసరించాడు చలపతి.

చలపతికి చంద్రలావు ఎందుకిలా చేస్తున్నాడో ఎంత ఆలోచించినా బోధపడలేదు.

ఏది ఏమైనా తను ముందుగా బయటపడకూడదు. అసలు విషయమేమిటో, ఆయన నోటి ద్వారానే చెప్పించాలి. నిర్ణయించుకున్నాడు చలపతి.

"హలో బావగారు నమస్కారం! ఇలా వచ్చారేమిటి?" తెలియనట్లుగా పలుకరించాడు చలపతి.

"ఏముందోయ్. మిత్రునితో కాసేపు యిలా పార్కులో కూర్చొని వెళుతున్నాను" తన గురించి చలపతికి తెలియనందుకు లోలోన ఆనందపడుతూ అన్నాడు చంద్రలావు.

"అక్కయ్య, చంటిగాడు కులాసాయే కదూ?" చంద్రలావు నటనవల్ల కలిగిన ఆశ్చర్యాన్ని దాచుకుంటూ రొటీన్‌గా అడిగాడు చలపతి.

"అంతా కులాసాయేనోయ్! వస్తానుమరి" అప్పుడే బయలుదేరబోతున్న పిటీ బస్సు ఎక్కాడు చంద్రలావు.

చంద్రలావు ప్రవర్తనే ఓ పజిల్‌లా తోచింది చలపతికి.

'ఈ పజిల్‌ను తను సాల్వ్ చెయ్యాలి వింతగా తోస్తున్న ఈయననడపడి వసంతలో ఏ మార్పునైనతీసుకురావచ్చు. తను వసంతను ఊరటపరచాలి. త్వరలో విషయమేమిటో తెలుసుకోవాలి' అనుకున్నాడు.

"బావగారేరి?" తిరిగివచ్చిన చలపతిని ఆదుర్దాగా ప్రశ్నించింది వసంత.

"వెళిపోయారు"

"అదేమిటీ–నీతో మాట్లాడకుండానే వెళ్ళిపోయారా?"

"లేదు."

"మరి...?!"

"తన విషయం నాకేమితెలియదని కాబోలు నాతో మామూలుగామాట్లాడారు అసలువిషయమేమిటో తెలుసుకోవాలని నేనూ నాకేమి తెలియనట్లుగా నటించాను."

"విషయమేమిటంట?" ఎంత దాచుకోవాలనుకున్నా మనసులోని ఆవేదన మాటలలో వెలిబుచ్చక తప్పలేదు వసంతకు.

"బావగారు ఏదో వ్యవహారం దాస్తున్నట్లుగా వుంది. నువ్వేమి కంగారుపడకు. అన్ని విషయాలు వివరంగా తెలుసుకుంటాను" వసంతను అనునయిస్తూ అన్నాడు చలపతి.

* * *

"బావగారు ఎక్కడున్నారో తెలుసుకున్నాను" ఇంట్లో అడుగుపెడుతూనే అన్నాడు చలపతి.



## రచయిత

ఓ రచయిత పోలీసువాళ్ళని దూషిస్తూ కథ రాశాడు.

పాఠకుడు పాపారావు రచయితను అభినందించడానికి వాళ్ళింటికెళ్ళాడు.

అతని కథని విపరీతంగా మెచ్చుకున్నాడు.

"ఇంతకీ మీరేం చేస్తుంటారు?" అడిగాడు పాపారావు ఆసక్తిగా.

"నేను పోలీసాఫీసర్ని" చెప్పాడు రచయిత.

-ఎమ్. ప్రసాద్ (విశాఖపట్నం)

"ఎక్కడున్నారు?"

"పనత్‌నగర్ బస్టాండ్ కెదురుగా వున్న గ్రీన్ కలర్ బిల్డింగ్‌లో చూశాను."

"ఏం చేస్తున్నారక్కడ?!"

"నేను వెళ్ళేసరికి ఆయన బెడ్‌మీద పడుకొని ఏదో పుస్తకం చదువుతున్నారు. మరి కొంతమంది కలిసి ప్రక్కనే పేకాడుతూ కనిపించారు"

"బొంబాయి వెళుతున్నానన్న మనిషి అక్కడెందుకున్నట్లు?"

"అదే అర్థం కావటం లేదు. ఏదో కూడని పనిలో తలదూర్చకపోతే ఇలా చేయటానికి కారణం కనిపించటంలేదు. అదేమిటో తెలుసుకోవటం కోసమే కనిపించకుండా తిరిగి వచ్చాను"

"ఇంతవరకు వచ్చిన యీ వ్యవహారాన్ని ఆదిలోనే తుంచకపోతే నేను నా పిల్లలు ఏం కావాలి? పద వెళదాం. అదేమిటో తేల్చుకుందాం:" బయలుదేరింది వసంత.

"చూడక్కా! ఎలాగూ ఆయన చెప్పి వెళ్ళినప్రకారం రేపు ఇంటికి రావలసిన మనిషే. ఈ ఒక్కరోజు ఓర్పు వహించావంటే అసలు కథంతా బయటపడుతుంది. ఇప్పుడు వెళ్ళి ఆయనను అల్లరిపెట్టి, మనం అల్లరిపాలు కావటం తప్ప మరోటి వుండదు. ఆలోచించు

సొంతం —సాయిక్రిష్ణప్రసాద్





## మార్పు

లతకి చీరల పిచ్చి.

ఓరోజు మళ్ళీ నాలుగు చీరలు కొని కొచ్చింది.

"బోలెడుచీరలున్నాయి. ఇంకాకొంటా వెందుకు?" అడిగాడు సీతాపతి.

"నా చీరలన్నీ ఈవీధిలోవాళ్ళు చూసే శారండీ...." చెప్పింది లత.

"అయితే మనం ప్రక్కవీధిలోకి మారి పోదాం" అన్నాడు సీతాపతి.

—డి. సీతాదేవి (తెనాలి)

మళ్ళీ కలుస్తాను" బయటకు నడిచాడు.

ఆలోచించిన కొద్దీ వసంత మనసులోని భయం అంతకంతకు ఎక్కువ కాసాగింది.

'తన అయిదు సంవత్సరాల వైవాహిక జీవితంలో ఆయన ఎప్పుడూ యిలా ప్రవర్తించ లేదు. తనయందు ఆయనకు ప్రేమ తగ్గిందా? లేక ఇలా చేయటానికి కారణం మరొకరి నెవరినైన....' ఆలోచించటానికే మనసు సహించలేదు వసంతకు.

ఇంక రేపటి వరకు ఎలా వుండగలదు?

సనత్‌నగర్‌లో బస్సు దిగింది వసంత.

ఆలోచనా భారంతో తడబడే అడుగులతో నడవసాగింది. స్టాండింగ్‌కు దగ్గరలోవున్న గ్రీన్ కలర్ బిల్డింగ్‌ను చేరుకోవటం కష్టం కాలేదు.

ట్రిమ్‌గా టాయ్‌లెట్ అయి మిత్రునితో బయటకు బయలుదేరిన చంచల్రావు ఎదురుగా వసంత కనిపించగానే తన ప్రక్కనే బాంబు పేలినటుగా అదిరిపడ్డాడు. ముఖం పాలిపోగా తప్పుచేసి దొరికిపోయిన పిల్లవాడిలా నోటమాట రాక నిశ్చేష్టుడై నిలబడిపోయాడు.

"రండి!" గంభీరంగా ముందుకు దారి తీస్తూ అంది వసంత.

చేష్టలుడిగిన చంచల్రావులో చలనం కలిగింది. మంత్రిగారివెంట మంత్ర ముగ్ధునిలా మౌనంగా వసంతను అనుసరించాడు.

"ఎందుకుచేశారీ పని?" ఇంట్లో ప్రవేశిస్తూ నిలదీసింది వసంత.

ఎలా చెప్పాలో తెలియని చంచల్రావు ఒక్కక్షణం వసంత కళ్ళలోకి చూసి "చూడు వసంతా! నీకేదో ద్రోహం చెయ్యాలని మాత్రం ఇలా ప్రవర్తించలేదు"

"అయితే నానుంచి ఎందుకు తప్పించుకొని తిరిగినట్టు?"

"నేనేమిటో- నా మనసేమిటో గత అయిదు సంవత్సరాల వైవాహిక జీవితంలో నీకు తెలియంది కాదు. కనుక నేను చెప్పే మాటలను మనస్ఫూర్తిగా నమ్ముతావని భావిస్తాను"

"నమ్మకం, అపనమ్మకం అన్నవి మాటలను బట్టే కాక మనిషి ప్రవర్తననుబట్టి కూడా నిర్ణయించుకోవలసి వుంటుంది"

"ఆల్‌రైట్ నువ్వలా నిర్ణయించుకున్నా జరిగింది చెబుతాను. వైవాహిక జీవితంలో విసుగుపుట్టి కొద్దికాలమైనా దానినుంచి దూరంగా నాకిష్టమైన రీతిలో గడపాలని ప్రయత్నించాను. కాని నీవెన్నడు నాకు అటువంటి అవకాశం కలుగచేయలేదు. అది నామీద ప్రేమ వల్లే అయినా నా మనసుకు వ్యతిరేకమైనది కావటంతో నాలోని కాంక్ష రోజురోజుకు తీవ్రతరమై యీ పథకం ఆలోచించి మిత్రుని సహాయంతో నా కోర్కెను నెరవేర్చుకోవటం కోసం ప్రయత్నించాను. అంతకుమించి కావి పని ఏమీ జరగలేదు" అన్నాడు చంచల్రావు.

"చూడండి! సంసారమన్నాక కష్టనష్టాలు ఆత్మీయతలు అనుబంధాలు అడుగడుగునా మనసు చుట్టుముట్టుతాయి. బ్రహ్మచారి జీవితం రౌతు లేని గుర్రం లాంటిది. అది ఎందుకు పరిగెడుతుందో ఏ దశగా పరుగెడుతుందో, ఏ గమ్యాన్ని చేరుతుందో దానికే తెలియదు. కాని వైవాహిక జీవితానికి ఒక అర్థం పరమార్థం చేరుకోవలసిన గమ్యం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తూ వుంటుంది.

"ఈరోజు మీకు విసుగు కలిగిందని మీరు మీ త్రోవ చూసుకున్నారు. నేనూ అదే త్రోవన పోతే?... ఇంక సంసార మెక్కడుంటుంది. ఆనందమనేది ఎక్కడినుంచో తెచ్చుకునేది కాదు. మనచుట్టూ వున్న పరిస్థితులను మన కనుగుణంగా తీర్చిదిద్దుకుంటూ మనం వున్న చోటనే ఆనందాన్ని అనుభవించవచ్చు. అదే మనిషినిబట్టి గ్రహించే మనసునుబట్టి మారుతూ వుంటుంది" అంది వసంత.

గిల్టీకాన్షస్‌తో సూటిగా చూడలేని చంచల్రావు తలదించుకున్నాడు. ✱

పాడువారు —భాస్కర్

